


ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మనదే..



1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఈ రోజుకు గుర్తుగా దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు. వాటిని అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రాజ్యాంగాన్ని రూపొందించారు. అనేక సవరణల తర్వాత 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండేళ్ల 11 నెలల 18 రోజులు పట్టింది. స్వాతంత్ర్యం తర్వాత 1950 జనవరి 26వ తేదీన భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించింది. అంతేకాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం ఉన్న దేశంగా భారత్ చరిత్రలోకి ఎక్కింది. అందుకే ప్రతి ఏడాది జనవరి 26న దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం కనులపండువగా జరిగింది. ఎటు చూసినా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా విద్యాసంస్థలు, కార్యాలయాలు, కాలనీలు, బస్తీల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సామాన్యులు జాతీయ జెండాకు వందనం చేసి ప్రసంగించారు. డా. బీఆర్ అంబేడ్కర్‌తో పాటు అతడి బృందం రాజ్యాంగ రూపకల్పనకు ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ నిర్మాతను. స్వాతంత్ర్య సమరయోధులను ఎప్పటికీ గుర్తించుకోవాలన్నారు. వారి త్యాగఫలితమే మనము స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు.
– కుత్బుల్లాపూర్


గణేష్‌నగర్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే వివేకానంద్



వెన్నెలగడ్డ సెయింట్ ఆంథోనిస్ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శన


గాజులరామారం సర్కిల్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు మల్లయ్య, నరసింహులు, ఎమ్మెల్యే వివేకానంద్


సూరారం నార్త్ సిటీ హైస్కూల్‌లో ట్రాఫిక్ సీఐ వెంకట్‌రెడ్డి


బాచుపల్లిలో జరిగిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హన్మంతరెడ్డి


రంగారెడ్డినగర్‌లోని జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్


ప్రగతినగర్‌లోని వైస్సార్ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన దృశ్యం


జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్


సూరారంలో జెండా వందనం చేస్తున్న దళిత సంఘాల నాయకులు


కొంపల్లిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో స్థానికులు


డిపోచంపల్లిలోని రెసోనెన్స్ ఎడ్యుకేషన్‌ఇనిస్టిట్యూషన్స్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న భారతీయం వ్యవస్థాపకురాలు సత్యవాణి


కుత్బుల్లపూర్ ప్రెస్‌క్లబ్ వద్ద జెండా ఎగురవేసిన జర్నలిస్టులు


మేడ్చల్ రవాణా శాఖ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న డీటీవో కిషన్‌నాయక్


కుత్బుల్లాపూర్ జెండా వందనం చేస్తున్న మాజీ కార్పొరేటర్ గౌరీష్


డి.పోచంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్.మల్లారెడ్డి


కుత్బుల్లపూర్ హెచ్‌ఎండబ్ల్యూఎస్ కార్యాలయంలో వేడుకలో జీఎం శ్రీధర్‌రెడ్డి


జగద్గిరిగుట్టలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ విశ్వకర్మ యువజన సంఘం ఆధ్వర్యంలో


జాతీయ జెండాను ఎగురవేసిన బీజేపీ నేత మల్లారెడ్డి


వెన్నలగడ్డలో జాతీయ జెండాను ఎగురవేసిన కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్‌గౌడ్


దూలపల్లిలో కో.ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో..


గణతంత్ర వేడుకల్లో దుండిగల్ మున్సిపల్ చైర్‌పర్సన్ కృష్ణవేణి


బౌరంపేటలోని శిఖర స్కూల్‌లో..



నందానగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎస్ఐ మదన్‌గౌడ్


మైసమ్మగూడలోని ఎంఆర్ సెట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం


గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ నిర్వహిస్తున్న బాచుపల్లిలోని వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి కళాశాల విద్యార్థులు


జీడిమెట్ల పారిశ్రామికవాడలో కార్మిక నేత చింతల నాగరాజు

ఉత్తమ అధికారులకు సత్కారం






కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకుంటున్న మండల వైద్యాధికారిణి వై.నిర్మల, జిల్లా రవాణా అధికారి కిషన్, జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా శాఖల్లో ప్రతిభ కనబర్చిన అధికారులను ప్రశంసించి సత్కరించారు. అంతాయిపల్లిలోని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్ పలువురు అధికారులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. దుండిగల్ మండల వైద్యాధికారిణి వై.నిర్మల, మేడ్చల్ జిల్లా రవాణా అధికారి కిషన్‌లతో పాటు పలువురు అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. తమ సేవలను గుర్తించి సర్టిఫికెట్లు ప్రదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. – దుండిగల్

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నిజాంపేట్: విద్యుత్ ఫీడర్ల నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని బాచుపల్లి సెక్షన్ ఏఈ శాంతకుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు. 11కేవీ మల్లంపేట్, శ్రీహోమ్స్ కాలనీ ఫీడర్ల పరిధిలోని కేఆర్‌సీఆర్ కాలనీ, రెయిన్‌బో కాలనీ, ఇందిరనగర్, ప్రణీత్ జెన్నిత్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. అదేవిధంగా 11కేవీ నిజాంపేట్ ఫీడర్ పరిధిలోని కాకతీయనగర్, ఎస్‌వీఎస్ అపర్ణ, ఇందిరనగర్, కేజీఎం విల్లాస్, శ్రీనిధి విల్లాస్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నిజాంపేట్ సెక్షన్ పరిధిలో..

గోకరాజురంగరాజు ఫీడర్ పరిధిలోని బాలాజీకాలనీ, వెంకటరాయకాలనీ, జెన్‌ఎన్‌ఎన్‌యూఆర్‌ఎం ఫేజ్-1, గోకరాజు రంగరాజు కళాశాల రోడ్డులో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు. అదే విధంగా 11కేవీ శ్రీనివాసకాలనీ స్కూల్ ఫీడర్ పరిధిలోని శ్రీనివాసహౌసింగ్ సొసైటీ, బాలాజీనగర్, కేటీఆర్ కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

బౌరంపేట్ సబ్‌స్టేషన్ పరిధిలో..

ఐడీఏ బహదూర్‌పల్లి ఫీడర్ పరిధిలోని సాయినాథ్ సొసైటీ, బహదూర్‌పల్లి, గాయత్రినగర్, సీఐ ఇంజినీరింగ్ ఎక్విప్‌మెంట్ కంపెనీ, రాయల్ టక్ షోరూమ్ ప్రాంతం, స్వింగ్ సెట్టర్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని బౌరంపేట్ సబ్‌స్టేషన్ ఏఈ సాయికిరణ్ తెలిపారు.

ప్రగతినగర్ సెక్షన్ పరిధిలో..

జగన్ స్టూడియో ఫీడర్ పరిధిలోని ఎన్‌ఆర్‌ఐ కాలనీ, విష్ణుప్రియనగర్, ఝాన్సీ లక్ష్మీబాయి పార్కు, ఛత్రపతి శివాజీపార్కు తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ప్రగతినగర్ సెక్షన్ ఏఈ ఓ ప్రకటనలో తెలియజేశారు.

ఉషాముళ్లపూడి సబ్‌స్టేషన్ పరిధిలో...

సుభాష్‌నగర్: ఉషాముళ్లపూడి సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని గాజులరామారం సెక్షన్ ఏఈ చైతన్య భార్గవ్ ఓ ప్రకటనలో తెలియజేశారు. గాజులరామారం గ్రామం, రాయల్ ఫామ్స్, తత్వ స్కూల్, శ్రీరామ్ నగర్, రోడామేస్త్రీ నగర్, వివేకానంద నగర్, ఉషోదయ కాలనీ ఫేజ్ 1–2, హెచ్‌ఏఎల్ కాలనీ, సీఎంఆర్ స్కూల్ వెనుక గల్లీ, ఇంద్ర నగర్, వల్లభాయ్ పటేల్ నగర్, దేవేందర్ నగర్, రావినారాయణరెడ్డినగర్, కైసర్ నగర్, వీనస్ రాక్ హైట్స్, బాలాజీ లేఅవుట్, శ్రీవెన్ ఎన్‌క్లేవ్, మల్లారెడ్డి నగర్, భవానీ నగర్, చిత్తారమ్మదేవి నగర్, అంబేద్కర్ నగర్, ఉమాదేవినగర్, చంద్రగిరి నగర్, శ్రీనివాసనగర్, శివసాయిహిల్స్, ఏరో నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నిజాంపేట్ డంపింగ్‌యార్డులో మంటలు


మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

నిజాంపేట్: డంపింగ్ యార్డులో ఒక్కసారిగా మంటలంటుకుని దట్టమైన పొగలు వ్యాపించడంతో చుట్టు పక్కల కాలనీలు, బస్తీల ప్రజలు ఊపిరాడక అస్వస్థతలకు గురయ్యారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి సర్వే నెంబరు 186లో చెత్త డంపింగ్ యార్డు కొనసాగుతోంది. అయితే జనవాసాల సమీపంలో కొనసాగుతున్న చెత్త డంపింగ్‌యార్డులో తరచూ మంటలు చెలరేగడంతో దాన్ని తరలించాలని స్థానికులు అధికారులను కోరుతూ వస్తున్నారు. తాజాగా శుక్రవారం డంపింగ్‌యార్డులో ఒక్కసారిగా చెత్తకు నిప్పంటుకుని దట్టమైన పొగలు వ్యాపించాయి. దీంతో ఆదిత్య గార్డెన్స్, హిల్‌కౌంటీ, సాయినగర్, రాజీవ్‌గృహకల్ప, జర్నలిస్టుకాలనీ తదితర ప్రాంతాల్లో చిన్నారులు, వృద్ధులు ఊపిరాడక ఇబ్బందులు పడ్డారు.

- సమాచారం అందుకున్న కూకట్‌పల్లి ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సాయంత్రం వరకు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా అదుపులోకి రాలేదు. ఎవరైనా నిప్పు పెట్టారా.. లేక వ్యర్థాల్లో రసాయనిక చర్య జరిగి మంటలు వ్యాపించాయా.? అనేది తెలియరాలేదు. మంటలంటుకున్న సమయంలో డంపింగ్‌యార్డు వద్ద పెద్ద సంఖ్యలో పశువులు ఉన్నాయి. ఒకవేళ భారీ స్థాయిలో మంటలు వ్యాపిస్తే పశువుల ప్రాణాలకు ముప్పు ఏర్పడి ఉండేది. తరచూ వ్యర్థాలను నిప్పంటుకుని పొగలు వ్యాపించడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. జనవాసాలకు దూరంగా డంపింగ్‌యార్డును తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి


ర్యాలీని ప్రారంభిస్తున్న మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి

కుత్బుల్లాపూర్: అనుకోకుండా జరిగే రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్లు ధరించిన కొందరు తమ ప్రాణాలను కాపాడుకున్నారని మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. కొంపల్లిలో శివశివాని డిగ్రీ కళాశాల విద్యార్థులతో శుక్రవారం హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అనుకోని ప్రమాదం సంభవిస్తే ప్రాణాలకు అపాయం తప్పుతుందన్నారు. ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వల్లే చాలా మంది చనిపోతున్నారని తెలిపారు. తప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలని సూచించారు.

శుభాకాంక్షలు

కుత్బుల్లాపూర్: తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరామ్‌ను శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు అశోక్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నరిసింహులు, ఎల్లారెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులు తగిన గుర్తింపు లభించిందన్నారు. కోదండరామ్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని వారు అభిలాషించారు.


ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొ. కోదండరామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యమకారులు